**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేది: 11.05.2025** **సమయం: 13.20 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. భారత్ – పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో తదుపరి కార్యాచరణ పై చర్చించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు ఢిల్లీ లో త్రివిధ దళాలధిపతులతో సమావేశమయ్యారు.

2. తెలంగాణ ఎప్ సెట్ ఫలితాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు విడుదల చేశారు. ఫలితాలను నేరుగా విద్యార్థుల సెల్ ఫోన్లకు అందేలా అధికారులు ఏర్పాట్లు చేశారు.

3. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ళ పథకం రెండో విడత లబ్ధిదారులకు రేపటి నుంచి ఇళ్ళ మంజూరు పత్రాలను అందజేస్తారు.

4. రాష్ట్రంలో ఈ రోజు, రేపు ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం వుందని వాతావరణ కేంద్రం తెలిపింది.

.......................................................

**ఎప్‌సెట్**

తెలంగాణలో ఎప్‌సెట్ ఫలితాలను ఈరోజు విడుదల చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫలితాలను విడుదల చేశారు. ఎప్‌సెట్ ఇంజినీరింగ్ ఫలితాల్లో మొదటి మూడు ర్యాంకులు ఆంధ్రప్రదేశ్ కు చెందిన విద్యార్థులకు లభించాయి. ఏపీలోని పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడకు చెందిన పల్లా భరత్ చంద్ర మొదటి ర్యాంకు, నంద్యాల జిల్లా కోనాపురం కు చెందిన రాంచరణ్ రెడ్డి కి రెండో ర్యాంకు, విజయనగరం జిల్లాకు చెందిన హేమసాయి సూర్య కార్తీక్ కు మూడో ర్యాంకు వచ్చాయి. హైదరాబాద్ లోని నాచారానికి చెందిన లక్ష్మీ భార్గవ్, మాదాపూర్

కు చెందిన వెంకట గణేష్, రిషాంత్ రెడ్డి, రష్మిత్ బండారి లకు 4,5,6 ర్యాంకులు లభించాయి. అగ్రికల్చర్, ఫార్మా విభాగంలో అబ్బాయిలే పైచేయి సాధించారు. మొదటి పది ర్యాంకుల్లో కేవలం ఒక్క విద్యార్థిని మాత్రమే ఉండటం గమనార్హం. మేడ్చల్ కు చెందిన సాకేత్‌రెడ్డి మొదటి ర్యాంకు, కరీంనగర్ కు చెందిన సబ్బాని లలిత్ వరేణ్య కు 2వ ర్యాంకు, వరంగల్ కు చెందిన అక్షిత్ కు 3వ ర్యాంకు లభించింది. ఎప్సెట్ ఫలితాలు నేరుగా విద్యార్థుల సెల్‌ఫోన్‌కే వచ్చేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. ఎప్‌సెట్ ఫలితాలు లను అధికారిక వెబ్‌సైట్ [https://eapcet.tgche.ac.in/](https://eapcet.tgche.ac.in/) లో అందుబాటులో ఉంచారు.

(DESK)

**ఇందిరమ్మ ఇళ్ళు**

రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి రెండో విడత లబ్ధిదారుల ఎంపిక నిన్నటితో ముగిసింది. రేపటి నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు ఇళ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందచేస్తారు. రెండో దశలో రెండు 2 లక్షల మందిని ఎంపిక చేసినట్లు సమాచారం. తొలి దశలో మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసి మొత్తం 71వేల మందికి ఇళ్లను మంజూరు చేశారు. బేస్మెంట్ పూర్తి చేసిన వారి ఖాతాల్లో ప్రతి సోమవారం నిధులు జమ చేస్తున్నారు.

(DESK)

**మంత్రివర్గ ఉపసంఘం**

రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ, విద్యాహక్కు చట్టం కింద బలహీనవర్గాల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్ల కేటాయింపు అంశాలపై చర్చించేందుకు మంత్రివర్గ ఉపసంఘం సమావేశం రేపు సమావేశం కానుంది. 2024 జులైలో ప్రభుత్వం ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధరాబాబు ఛైర్మన్గా, , మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించింది. ఈ కమిటీ తొలి సమావేశం గత సెప్టెంబరులో జరగగా, రెండో సమావేశం రేపు సచివాలయంలో జరుగుతుంది. ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణపై అధ్యయనం చేసిన రాష్ట్ర విద్యా కమిషన్ 'తెలంగాణ ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ స్కూల్ రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమిషన్ ముసాయిదా బిల్-2025' పేరిట గత జనవరి 24న ప్రభుత్వానికి

నివేదిక సమర్పించిన సంగతి తెలిసిందే. కొత్త విద్యాసంవత్సరం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఫీజుల నియంత్రణపై సమగ్రంగా చర్చించనున్నారు. మరోవైపు విద్యాహక్కు చట్టంలోని సెక్షన్ 12 1(సీ)ని వచ్చే విద్యాసంవత్సరం నుంచి అమలు చేస్తామని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. అది అమలు చేస్తే బలహీనవర్గాల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లు లభిస్తాయి. ఇ ఫీజు మొత్తాన్ని ప్రభుత్వం భరెంచవలసి ఉంటుంది. (DESK)

**మణుగూరు- BYTE**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఫిబ్రవరి నెలలో కేవలం 8 నార్మల్ డెలివరీలు కాగా.. మార్చి, ఏప్రిల్ నెలల్లో అవి 50కి పైగా పెరిగాయి. భవిష్యత్తులో కూడా సుఖ ప్రసవాలు మరింత పెంచుతామని మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్ ఆకాశవాణి ప్రతినిధి హరికృష్ణకు తెలిపారు.

BYTE (PTC-BKGM)

**కస్తూర్బా విద్యాలయాలు**

రాష్ట్రంలో మరో 120 కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో ఇంటర్ విద్యను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం 495 కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు ఉండగా, వాటిలో 283 చోట్ల ఆరు నుంచి ఇంటర్ వరకు విద్య అందిస్తున్నారు. మిగిలిన 212 విద్యాలయాల్లో 120 చోట్ల ఇంటర్ వరకు విద్య అందించేలా ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ సొంత నిధులతోనే వాటిని నడపాలని,. తర్వాత కేంద్ర ప్రభుత్వాన్ని 60 శాతం వాటా నిధులు అడగాలని నిర్ణయించారు. ప్రస్తుతం 283 కేజీబీవీల్లో 26 వేల మంది బాలికలు ఇంటర్ చదువుతున్నారు. కొత్తగా ఈ సంవత్సరం 120 కేజీబీవీలను ఇంటర్ వరకు అప్గ్రేడ్ చేస్తుండటంతో మరో 9,600 సీట్లు అదనంగా రానున్నాయి. (DESK)

**ధాన్యం కొనుగోలు**

ఆసిఫాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిర్దేశించిన రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అధికారులను ఆదేశించారు. పెంచికలపేట మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ప్రస్తుత రబీ సీజన్లో జిల్లాలో సన్న రకం , దొడ్డు రకం వడ్లు 56 వేల 58 మెట్రిక్ టన్నులు వచ్చే అవకాశం ఉన్నట్లు అంచనా వేసినట్లు వివరించారు. రైతులు దాన్యం విషయంలో ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి గింజను కొనుగోలు చేస్తామని తెలిపారు. పక్క రాష్ట్రం నుండి ధాన్యం జిల్లాలోకి రాకుండా ప్రత్యేక చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. (PTC-ASFB)

**సర్వేయర్లు**

భూ భారతి చట్టం- 2025 అమలులో భాగంగా అర్హులైన వారు సర్వేయర్ల శిక్షణ కోసం ఈ నెల 17 లోగా సమీపంలోని మీ సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని సర్వేయర్ల కు నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఎంపికైన సర్వేయర్లకు జూలై 26 వరకు 50 పని దినాలతోపాటు శిక్షణ ఇవ్వనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. (PTC/NLG)

**యాదాద్రి**

ఈ రోజు లక్ష్మీ నరసింహస్వామి జయంతి సందర్భంగా రాష్ట్రంలోని లక్ష్మీ నరసింహస్వామి ఆలయాల్లో విశేష పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో గిరి ప్రదక్షిణ చేపట్టారు. ఇందులో వివిధ ప్రాంతాలకు చెందిన ఆధ్యాత్మిక సంస్థలు, భక్త సమాజాలకు చెందిన వారు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గోమాత, జాతీయ పతాకంతో భక్తులు జయధ్వానాలు చేస్తూ కొండ చుట్టూ ప్రదక్షిణ చేశారు.అనంతరం కొండపైకి చేరుకుని ప్రధాన ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు. (PTC/YBG)

**వాతావరణం**

రాష్ట్రంలో ఈరోజు, రేపు ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. అక్కడక్కడ ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడవచ్చని తెలిపింది. కాగా, నిన్న మెదక్ జిల్లాలో అత్యధికంగా 41.7, ఉష్ణోగ్రత నమోదైంది. ఇలావుండగా, ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ఈ నెల 27 వ తేదీ నాటికే కేరళలో ప్రవేశించే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. (DESK)

**యుద్ధ పరిణామాలు**

భారత్ – పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ఈ రోజు ఢిల్లీలో కీలక సమావేశాలు జరుగుతున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రస్తుతం ఢిల్లీలో త్రివిధ దళాల అధిపతులతో సమావేశం జరుపుతున్నారు. కాల్పుల విరమణ తర్వాత సరిహద్దుల్లో నెలకొన్న పరిస్థితులు, భద్రత పై ఈ సమావేశంలో చర్చిస్తున్నారు. రేపు పాకిస్థాన్ తో జరిగే చర్చలతో అనుసరించాల్సిన వ్యూహం పై ఈ సమావేశంలో నిర్ణయం తీసుకుంటారని భావిస్తారు. మరో వైపు రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఆధ్వర్యంలో కూడా తాజా పరిస్థితుల పై చర్చ జరుగుతోంది. (DESK)

**అంత్యక్రియలు**

పాకిస్థాన్ దాడుల్లో వీరమరణం పొందిన జవాన్ మురళీ నాయక్ కు ఈ రోజు ఆయన స్వస్థలం ఆంధ్రప్రదేశ్ లోని శ్రీ సత్యసాయి జిల్లా, గోరంట్ల మండల్లం కళ్లితండా లో ఈ రోజు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. వీరజవాన్ అంత్యక్రియలకు చుట్టుప్రక్కల గ్రామాల నుంచి వేలాది జనం తరలివచ్చారు. ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు, లోకేష్, తదితరులు మురళీ నాయక్ అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

(DESK)

**మెట్రో రైలు**

హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు మరో అరుదైన గౌరవం లభించింది. హార్వర్డ్ యూనివర్సిటీ హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు పై అధ్యయన పత్రాన్ని ప్రచురించింది. ప్రపంచంలోనే అతి పెద్ద టిపిపి మెట్రో గా హెచ్ ఎం ఆర్ ప్రాజెక్టు సాధించిన విజయాలను ఇందులో వివరించారు. హైదరాబాద్ మెట్రో రైలు వ్యవస్థ ఒక ప్రముఖ రవాణా వ్యవస్థ గా మాత్రమే కాకుండా మౌలిక వసతుల కల్పనలో కొత్త ఒరవడిని ప్రదర్శించిందని, ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య విధానంలో ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన ప్రాజెక్టు గా అవతరించిందని హార్వర్డ్ ప్రశంసించింది.

ఎంఎస్ఎల్

**యారన్ సబ్సిడీ**

రాజన్న సిరిసిల్లా జిల్లాలో 2023 లో బతుకమ్మ చీరలు నేసిన కార్మికులకు 10 శాతం యారన్ సబ్సిడీ డబ్బులను చేనేత, జౌళి శాఖ అధికారులు విడుదల చేశారు. 3 వేల మందికి పైగా పవర్ లూమ్ కార్మికుల బ్యాంకు ఖాతాల్లో 5 కోట్ల 24 లక్షల రూపాయలను జమ చేశారు. మొదటి విడతలో 3,019 మందికి డబ్బులు వస్తాయని, రెండవ విడతలో మరో 1481 మందికి ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని అధికారులు చెప్పారు.

పిటిసి